# వాత్సల్యం

-అడ్డంకి శ్రీనివాస్

శాంతమ్మ దిగాలుగా కూర్చుంది. ఆ దిగులు తనకి ఆకలేస్తున్నందుకు కాదు.ఇంట్లో బియ్యం నిండుకున్నందుకూ కాదు. జ్వరంతో ఒళ్ళంతా కాలిపోతున్నందుకూ, దగ్గి దగ్గి గొంతు వాచిపోతున్నందుకూ కాదు, మరి...ఆమె మనసంతా, ఆ దిగులంతా ఒక్కగానొక్క కొడుకు మీదనే. ఆమె వేదనంతా ఆ కొడుకును విడిచి రెండు నెలలు దాటినా ఒక్క ఉత్తరం ముక్క కూడా రాలే



కొడుకు సత్యం, శాంతమ్మను వదిలి వెళ్ళి రెండు నెలలైనా ఆమెకు ఎంతో కాలం జరిగినట్టు లేదు. చివరి సారిగా సత్యం అన్న మాటలు ఇంకా శాంతమ్మ చెవుల్లోనే ఉన్నాయి.

"అమ్మా..! కొడుకు, కోడలు నిన్ను చూడటం లేదన్న అపవాదు మాకు తీసుకు రావద్దు. మేం నిన్ను బాగానే చూస్తామనీ, మాతో పాటే ఉండి పొమ్మన్నామని, కానీ ఊరినీ, అలవాటైన పరిసరాలనీ వదిలి, కొత్త చోట సరిపడక నువ్వే సొంత ఊళ్ళో ఉంటానన్నావనీ చెప్పు. ఇలా చెప్పడం మా కోసం కాదు. మేం ఎక్కడో ఉంటాం. ఈ ఊరి వాళ్ళంతా మమ్మల్ని ఏమనుకున్నా మాకు ఊడిపోయేదేమీ లేదు. కాని నిన్నే కొడుకు చూడక ఇక్కడ ఉంటున్నావి ఆడిపోసుకుంటారు. అందుకే నేను చెప్పినట్టు చెప్పు. నీకు నెలకో వంద రూపాయలు పంపుతాను. ఈ పల్లెటూళ్ళో ఖర్చేముంటుదని చెప్పి? హాయిగా ఉండు. నేను వీలైతే ఎప్పుడైనా వచ్చి చూసి పోతాను. అంతేగానీ మా దగ్గరే ఉంటానని మంకు పట్టుతో మాకు ముఖ్యంగా నీ కోడలికి మనస్తాపాన్ని కలిగించకు..."

కన్నీళ్ళని మాసిన చీర చెంగుతో తుడుచుకుంది శాంతమ్మ. ముదూడి పోయిన తన పట్టు జుట్టును మళ్ళీ తిరిగి ముడివేసి ఒణుకుతున్న చేతులతో విస్తరాకుల కట్ట ముందేసుకొని కూర్చుంది.

ఒంటరి వాళ్ళకి అనుభవాలే అనుభూతులన్నట్లు ఆమె మనుసులో తన భర్త రాజయ్య చనిపోతూ చివరిగా అన్న మాటలు గుర్తొచ్చాయి. ఆమె చెంపల పైకి కన్నీళ్ళు జల జలా జాలువారాయి.

"శాంతా...! నేను వెళ్ళి పోతున్నానని బాధ పడకు. మనకున్న ఏకైక బిడ్డ సత్యం. వాణ్ణి కష్టపడైనా సరే చదివించు. ఆ చదువే వాడికి, నీకు, మొత్తం మన కుటుంబానికే జీవితాంతం తిండి పెడుతుంది. వాడి చదువు మాత్రం అశ్రద్ధ చేయకు...'

రాజయ్య మాటల లోంచి వాస్తవంలోకి వచ్చింది శాంతమ్మ. జరిగిన సంఘటనలనీ, తన పరిస్థితినీ తల్చుకొని కన్నీటి పర్యంతమైంది. కానీ కన్నీళ్ళు కడుపు నింపవు కదా...

ఆకులు కుడితేనే కడుపు నిండేది. అందుకని చీరిన పుల్లల్ని తీసుకొని ఆకులు కుట్టడం మొదలు పెట్టింది.

అంతలో పోస్ట్‌మాన్ 'శాంతమ్మక్కా నీకు మీ అబ్బాయి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది." అంటూ గుమ్మంలో విసిరేసి వెళ్ళిపోయాడు. అది విన్న శాంతమ్మ ఆనందానికి అవధి లేదు. పుత్ర వాత్సల్యమో ఏమో తెలీదు గాని కొత్త శక్తిని ప్రసాదించింది.పదహారేళ్ళ పడుచు పిల్లలా ఛెంగున దూకి ఆ ఉత్తరం అందుకోవాలన్న కోరిక మనసులో ఉన్నా, అందుకు శరీరం సహకరించకపోవడంతో సాధ్యమైనంత వేగంగానే వెళ్ళి ఆ ఉత్తరాన్ని చేతుల్లోకి తీసుకుంది. తన కొడుకుని చేతుల్లో తీసుకొని ఆడించిన రోజులు గుర్తుకొచ్చాయి ఆ ఉత్తరాన్ని తీసుకోగానే. కొడుకుని ఆప్యాయంగా తల నిమిరినట్లు ఆ ఉత్తరాన్ని తడిమింది.

"అమ్మా....! అంతా క్షేమం. లెటర్లు రాయడం లేదని బాధ పడకు. ఎక్కడా... తీరిక లేదు. నీకో శుభవార్త. నీ కోడలికి సీనియర్ ఇంజనీర్‌గా ప్రమోషన్ వచ్చి అమెరికా వెళ్ళే అవకాశం వచ్చింది. ఒక సంవత్సరంలో మళ్ళీ తిరిగి వచ్చేస్తుంది. పిల్లల స్కూళ్ళు, చదువులు, సంసారం ఇవన్నీ వదిలి వెళ్ళనని నీ కోడలు మొండికేస్తోంది. పైగా ఏవో వంకలు, సాకులూ చెప్పి, పని మనిషి, వంట మనిషి కూడా మానేశారు. అందుకని తను వెళ్తే మేం ఇబ్బందుల పాలవుతామని తను వెళ్ళనంటోంది. కానీ వెళ్తే చాలా డబ్బు, గౌరవం అన్నీ వస్తాయి. అందువల్ల నేనే బలవంతం మీద పంపిస్తున్నాను. కాబట్టి కోడలు అమెరికా వెళ్ళగానే నేనొచ్చి నిన్ను తీసుకెళ్తాను. వేళకి వండి పెట్టి, ఇంటిపనీ,



## రంభహో...

* అసలు పేరు: విజయలక్ష్మి
* ఊరు: విజయవాడ
* పుట్టిన తేది: జూన్ 5
* మంచి స్నేహితులు: దీప్తి భట్నాగర్, ఖుష్బూ, మహేశ్వరి
* నచ్చిన వ్యక్తులు: అమ్మమ్మ
* శత్రువు: మాధురీ దీక్షిత్(ఆమె మంచి డ్యాన్సర్ కనుక)
* ప్రేమించేది: మసాలాతో చేసిన ఆహార పదార్థాలు,ఆమె నాలుగేళ్ళ మినహా!
* అసహ్యం: డేటింగ్ అంటే అసహ్యం
* ఇష్టమైన సినిమా పాటలు: దిల్వాలే దుల్హానియా లేజాయేంగే పాటలు వినడం
* ఇష్టమైన రంగులు: ఎరుపు, నలుపు, తెలుపు
* కారు: ఒపెల్ ఆస్ట్రా
* తనలో తనకు నచ్చనిది: హైపర్ సెన్సిటివిటి
* ఆమె లో ఆమెకు నచ్చేది: జీవితం పట్ల ప్రేమ
* తీరని కోరిక: నాగార్జునతో కలిసి హీరోయిన్‌గా నటించలేక పోవటం
* నమ్మకం లేనిది: ప్రేమ పెళ్ళిళ్లు. ఎరేంజిడ్ మ్యారేజ్ ఇష్టం

వంటపనీ చూసుకోక పోతే పిల్లలు చదువుల్లో వెనుకపడిపోతారు. వాకేమో క్షణం తీరికుండదు. అదృష్టం తలుపు తడితే కాదన కూడదు. అందుకే అమెరికా పంపిస్తున్నాను. నువ్వు వచ్చి మాతో ఉండి అన్నీ చేసిపెట్టి జాగ్రత్తగా చూస్తావని చెప్పిన మీదటే కోడలు వెళ్ళడానికి ఒప్పుకుంది. కాబట్టి నేనో వారం రోజుల్లో వచ్చి నిన్ను తీసుకెళ్తాను. సిద్ధంగా ఉండు. ఇంతే సంగతులు... ఇట్లు,

నీ సత్యం.

ఉత్తరం చదివిన శాంతమ్మకి 'ఏం చెయ్యాలో పాలు పోలేదు. కొడుకు రమ్మంటున్నందుకు ఆనందించాలో, పరోక్షంగా పని మనిషి, వంట మనిషి స్థానాలను భర్తీ చెయ్యమని పిలుస్తున్నందుకు బాధ పడాలో అర్థం కాలేదు.

"ఈ రాలిపోయే పండుటాకు వాళ్ళకి వండి పెట్టగలదా...? ఈ ఉగ్గు బుట్ట ముసలావిడ వాళ్ళని సాక గలదా. ..? అన్న ఆలోచన కూడా లేకుండా తన చేత ఆరవ చాకిరీ చేయిద్దామనుకొనే కొడుకుని 'ఏమనాలో తోచలేదు ఆమెకి.

ఎన్ని కలలు కన్నది తను. కొడుకే సర్వస్వమూ అనుకొని అహోరాత్రులు శ్రమించి ఆకులు కుట్టి తను తిన్నా తినక పోయినా వాడికి ఏ లోటు రాకుండా చూసినందుకు వాడు తనకిచ్చే ప్రతిఫలం ఇదేనా...? వార్ధక్యం ఇంత దుర్భరమని తెలిస్తే ఎప్పుడో తన భర్తతో పాటే పోయేది తను. కానీ ఇప్పుడు నాకే నేనేమీ చేసుకోలేక పోతున్న తరుణంలో వాళ్ళకి నేనేమి చేసిపెట్ట గలను. అయినా ఇంత చేసినా వాడు నాకు చేసిందేమిటి? వాడి

అవసరం తీరి కోడలు తిరిగి వచ్చేసరికి నన్ను మళ్ళీ వెళ్ళి పొమ్మంటే... అప్పుడు మళ్ళీ మానసిక క్షోభ తను భరించ గలదా...! అందుకే... ఏమైనా సరే... ఈ సారి తను వెళ్ళ కూడదనే గట్టిగా నిర్ణయించుకుంది. అయినా ఒక్క ఉత్తరంలో అమ్మా నువ్వు ఎలా ఉన్నావని రాయడానికి తీరిక లేని కొడుక్కి, వాడి సంసారానికీ రెక్కలు ముక్కలు చేసుకొని చేసిపెట్టాల్సిన అవసరం కూడా లేదని గట్టిగానే నిర్ణయించుకుంది. కానీ... నిజంగా ఆమె కొడుకే వచ్చి "అమ్మా... నువ్వు రావాలి..." అని అడిగితే తను మాత్రం వెళ్ళకుండా ఉండ గలదా... కొడుకు చేసిన ఎన్ని తప్పుల్ని క్షమించింది తను! కానీ ఈ ఒక్క సారికి కూడా వెళ్ళి చేసి పెడదామనే అనుకుంది. కానీ వెళ్ళలేని, చెయ్యలేని అశక్తత. ఏం చెయ్యాలో తోచలేదు.

రెండ్రోజుల్నించీ ఆమె కిదే ఆలోచన.కంటికి కునుకు లేదు. కడుపుకి తిండీ లేదు. కన్న తల్లికి చేసి పెట్టాలన్న ఆలోచన కొడుక్కి లేదు గానీ, చేసి పెట్టాలన్న తపన ఆ తల్లికి ఉంది. మనసున్నా, మార్గం లేనట్టు ఆమె శరీరం సహకరించడం లేదు. లేచి నిటారుగా నడవలేని దుస్థితి. ఆమె మనసంతా కొడుకుమీదనే. వాడికి చెయ్యలేక పోతున్నా నన్న ఆవేదన. వాడు నోరు తెరిచి అడిగితే వాడి కోరిక తీర్చలేని ఈ తల్లి ఇంకా ఎందుకు బతికుందోనని రోదిస్తోందామె.

* * * * * *

ఆమె సమస్యకి వారం రోజులొచ్చాయి. శాంతమ్మ జ్వరానికీ వారం రోజులొచ్చాయి. ఈ రోజే ఆమె కొడుకు సత్యం ఆమెని తీసుకు వెళ్ళటానికి వస్తాడు. బస్సు మెల్లిగా వచ్చి ఆగింది. సత్యం దిగాడు. సత్యాన్ని దించి బస్సు వెళ్ళి పోయింది. కొడుకు వస్తాడని, వాడి కోరిక తీర్చలేనన్న వ్యథతో శాంతమ్మని కుక్కి మంచంలో వదిలి ఆమె ఆత్మ గాలిలోకి వెళ్ళి పోయింది. ●




